కొత్త టీచర్లకు పోస్టింగ్

- నేడు కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 14 : విద్యా శాఖ ఆదేశాల మేరకు జిల్లాలో డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వనున్నట్లు డీఈవో మాధవి సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల నియామక పత్రాలు అందుకున్న టీచర్లు కౌన్సెలింగ్‌కు తప్పక హాజరై, వారి పాఠశాలలను ఎంచుకోవాలని సూచించారు. స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేడ్ టీచర్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, భాషా పండితులు (ఉర్దూ, తెలుగు)తో పాటు ఇతర కేటగిరీల్లో ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇస్తామని డీఈవో వివరించారు.

పేదలకు అండగా పుట్ట లింగమ్మ ట్రస్టు

మంథని : బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 14: పుట్ట లింగమ్మ ట్రస్టు ఎప్పుడూ పేదలకు అండగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం రచ్చపల్లికి చెందిన అబ్బెజ సముద్రమ్మ పెద్దపల్లిలో కిరాయి ఇంట్లో నివాసముంటున్నారు. సముద్రమ్మ మృతి చెందగా ఇంటి యజమానులు దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఒప్పుకోలేదు. మంథని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముక్తి ఆశ్రమంలో సముద్రమ్మ కర్మకాండ నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ ముక్తి ఆశ్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కర్మకాండ పనులు పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. సొంతిల్లు లేక ఆఖరి మజిలీ నిర్వహించుకునేందుకు నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురి కావద్దనే ఉద్దేశంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, కనవేన శ్రీనివాస్ లతో పాటు తదితరులున్నారు.

ముత్తారం, అక్టోబర్ 14: ఖమ్మంపల్లిలో మాజీ సర్పంచ్ జక్కుల సదానందం తల్లి రాంబాయి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. రాంబాఇయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ అల్లం తిరుపతి, నాయకులు డైరెక్టర్ కురాకుల ఓదెలు, నాంపాని సమ్మయ్య, నాయకులు, పాల్గొన్నారు.

కుక్కను తప్పించపోయి.. బైక్ పై నుంచి పడిన దంపతులు

- భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

ధర్మారం,అక్టోబర్14:కటికెనపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామా నికి చెందిన ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ ఎస్ లక్ష్మణ్, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తాటిపల్లికి చెందిన మహిపాల్ రెడ్డి(40)కొన్నేళ్లుగా గల్ఫ్ వెళ్లి వస్తున్నాడు. మరో మూడు రోజుల్లో తిరిగి గల్ఫ్ వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. ఆది వారం చామనపల్లిలో బంధువులను కలిసేందుకు భార్య మాధవితో కలిసి వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వెళుతుండగా కటికనపల్లి శివారులో కుక్క అడ్డం వచ్చింది. దానిని తప్పించే క్రమం లో బైక్ అదుపు తప్పడంతో దంపతులి ద్దరూ కింద పడ్డారు. మహిపాల్ రెడ్డి తలకు బండరాయి తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మాధవి నడుము, చేయి విరిగాయి. బాధితులను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మహిపాల్ రెడ్డి తల నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మాధవి చికిత్స పొందుతున్నది. మృతుని తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★ మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు అమ్మాయి కావాలి. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పనిచేసే అమ్మాయి కావలెను. సంప్ర|| సెల్: 8341220970

NTK-335282

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

అభివృద్ధి పనుల జాడేది?

- రూ.29.50కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి
- రెండునెలలు గడుస్తున్నా పనులు చేపట్టని కాంట్రాక్టర్
- దుమ్ము ధూళితో వ్యాపారుల నరకయాతన

గోదావరిఖని ప్రధాన వ్యాపార కూడలి కళ్యాణ్‌నగర్‌లో గుంతలు పడిన రోడ్డు

కోల్‌సిటీ, అక్టోబర్ 14: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల జాడ కనిపించడం లేదు. కళ్యాణ్‌నగర్ కష్టాలు తీరడం లేదు కదా.. ఇప్పుడు అంతకుమించి మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా తాత్కాలికంగా రోడ్లపై గుంతలు పూడ్చారు. ఇప్పుడు వాటి దుమ్ము, ధూళితో వ్యాపారులే కాదు.. వినియోగదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. విపరీతమైన దుమ్ముతో అనారోగ్యాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. వ్యాపార కేంద్రాల్లో వాహనాల కంటే కాలినడకన వెళ్తేనే సురక్షితంగా గమ్యం చేరుకునే పరిస్థితి కనిపిస్తుంది. టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.29.50కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గత ఆగస్టు 21న మంత్రి శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ శంకుస్థాపన చేసి రెండు నెలలు కావస్తున్నా.. కాంట్రాక్టర్ మాత్రం ఇంకా పనులే చేపట్టడం లేదు. దీనితో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

పనులు మొదలయ్యేది ఎప్పుడో?

గోదావరిఖనిలోని ప్రధాన వ్యాపార కేంద్రాలైన కళ్యాణ్‌నగర్, లక్ష్మీనగర్, మేదరి బస్తీ, ఉల్లిగడ్డల బజార్‌లో రూ.29.50కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగి నెలదాటినా ఇప్పటికి పురోగతి కనిపించడం లేదు. భూగర్భ డ్రైనేజీల నిర్మాణాలకు రూ.10కోట్లు, సీసీ రోడ్లకు రూ.12కోట్లు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు రూ.4కోట్లు, వీధిలైట్లకు రూ.3కోట్ల చొప్పున నిధులు కేటాయించారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించినట్టే ప్రారంభించి.. పత్తాలేకుండా పోయాడు. కళ్యాణ్‌నగర్‌లో ముందుగా పైపులైన్ పనులు చేపట్టి వదిలేశాడు. దీంతో ఆ ఏరియాలో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా కార్పొరేషన్ అధికారులు తాత్కాలికంగా కళ్యాణ్‌నగర్ ఏరియాలో డస్ట్‌తో రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చారు. ప్రస్తుతం వాహనాల రద్దీతో ఆ దుమ్ము, ధూళి లేచి మీద పడడంతో వ్యాపారులు ఇక్కట్లకు గురవుతున్నారు.

షాపులో ఉండలేకపోతున్నాం

అభివృద్ధి పనుల పేరుతో పైపులైన్ కోసం రోడ్డు తవ్వి వదిలేశారు. శంకుస్థాపన చేసి రెండు నెలలు కావస్తున్నా.. ఇప్పటికి పనులు జరగడం లేదు. కళ్యాణ్‌నగర్ రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయి. నిత్యం దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో షాపుల్లో ఉండలేని పరిస్థితి. దుమ్ము వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటున్నది. కనీసం దుమ్ములేకుండా కార్పొరేషన్ వాళ్లు నీటిని స్ప్రే చేస్తే కొంతవరకు ఉపశమనం ఉంటుంది. త్వరితగతిన రోడ్లు నిర్మించేలా కలెక్టర్ చొరవ చూపాలి.

గజ్జెల్లి వెంకటేశ్వర్లు, వ్యాపారి, కళ్యాణ్‌నగర్

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబర్14:ధరణి దరఖాస్తులను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ అంశాలపై అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తుల ను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్ర భుత్వ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఖర్చుల ప్రతిపాదనలు అందజేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామని, ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, వీ హనుమా నాయక్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ స్క్రీనింగ్ పూర్తయ్యేలా కార్యాచరణ

జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ ప్రక్రియ డిసెంబర్ వరకు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్‌పై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ ప్రక్రియ డిసెంబర్ వరకు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి రెండు రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా దవాఖానలో పాలేటివ్ కేర్ సేవలు మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ద అరుణ శ్రీ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించాలని కలెక్టరేట్ సిబ్బందికి సూచించారు. ఫిర్యాదులో పేర్కొన సమస్యను క్షణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఖని ఏసీపీ

యువతకు కౌన్సెలింగ్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 14: దసరా వేడుకల్లో భాగంగా గోదావరిఖని స్టేడియంలో గొడవపడిన ఆకతాయి యువకులకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్టేషన్‌లో సోమవారం ఏసీపీ ఎం రమేశ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి గొడవపడితే చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.

బోనస్‌రాని కార్మికులకు ఖాతాలో జమ

గోదావరిఖని, అక్టోబర్ 14: సింగరేణి లాభాల వాటా బోనస్ ఇటీవల కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లింపులు నిర్వహించగా ఆర్జీ-1 ఏరియా పార్కు, నర్సరీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆలస్యంతో నేడు మంగళవారం వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ-1 అధ్యక్షుడు ఎంఏ గౌస్ పేర్కొన్నారు. బోనస్ చెల్లింపులు జరుగకపోవడంతో కార్మికుల విన్నపం మేరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత కాంట్రాక్టర్ ఖాతాలో జమ అయిందని, వెంటనే చెల్లింపులు జరుగుతాయన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మంథని రూరల్, అక్టోబర్ 14: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబును సన్మానించడంతో పాటు పూల మొక్కను అందించారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థను మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పలు ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కార దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆడపిల్లలను కాపాడుకోవాలి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 14: సమాజం లో రోజురోజుకు ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని, వారిని కాపాడుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్టు చెంద్రు స్వప్న, ఫైనాన్స్ లిటరసీ సేరు సంధ్యారాణి అన్నారు. పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్‌లో ఉషోదయ మహిళా వీవో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు భేటీ బచావొ.. భేటీ పడావొ కార్యక్రమంతో పాటు సఖీ కేంద్రం సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్, భరోసా, షీటీమ్‌లు చేస్తున్న సేవలను వివరించారు. తిరుమల, గౌతమి తదితరులున్నారు.

కేంద్రమంత్రికి సింగరేణి రిటైర్డు కార్మికుల వినతి

గోదావరిఖని, అక్టోబర్ 14: తమ సమస్యల పరిష్కారం కోసం సింగరేణి రిటైర్డ్ కార్మికులు సోమవారం వరంగల్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. 27 ఏళ్లుగా పింఛన్ పెంపుదల లేదని, బీఓటీలోని నిర్ణయాలు అమలు చేసి పెన్షన్ పెంచాలన్నారు. కేంద్రం ఉచిత వైద్యం అందించాలన్నారు. ఓఎన్‌జీసీలో అమలులో ఉన్న నగదు చెల్లింపు అమలు చేయాలన్నారు. లాభాల వాటా ను రిటైర్డు కార్మికులకు అందించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామగిరి : వేదికపై పూర్వ విద్యార్థులు

రామగిరి, అక్టోబర్ 14 : లద్నాపూర్‌లోని వందన ఉన్నత పాఠశాల 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. సెంటినరీకాలనీ లో సింగరేణి కమ్యూనిటీ హాలులో పూర్వ విద్యార్థులంతా కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు.

ఈసాలతక్కళ్లపల్లి ఉన్నతపాఠశాలలో..

పాలకుర్తి, అక్టోబర్14: ఈసాలతక్కళ్లపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాల 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు రోజంతా పాఠశాలలో ఉత్సాహంగా గడిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

పాలకుర్తి : ఈసాలతక్కళ్లపల్లి ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థులు

ప్రెస్‌క్లబ్‌లో ఎర్రచందనం మొక్కల పంపిణీ

గోదావరిఖని, అక్టోబర్ 14: కేపీఎన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో రామగుండం నియోకవర్గంలోని పాత్రికేయులకు ఉచితంగా ఎర్రచందనం మొక్కలను పంపిణీ చేశారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులకు రెండు చొప్పున ఎర్రచందనం మొక్కలు పంపిణీ చేశారు. అలాగే మొక్కకు రూ.4,50,000 చొప్పున బాండ్ బ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. ఎర్రచందనం మొక్కలు కావాల్సిన వారు 9985642142 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు. ఇక్కడ కేపీఎన్ ఎంటర్‌ప్రైజెస్ అధిపతి లాటుకూరి క్రాంతికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ చెన్నూరి నాగరాజు, లాటుకూరి సుహాంత్, విలేకర్లు ఉన్నారు.

వైన్స్‌లో చోరీ

- 50వేలు, మద్యం అపహరణ

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 14 : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోల్‌కారిడార్ ప్రధాన రోడ్డులో గల రాజరాజేశ్వర వైన్స్‌లో చోరీ జరిగినట్లు టూటౌన్ సీఐ ఎన్ ప్రసాద్‌రావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అల్లూరు రోడ్డు కోల్‌కారిడార్ రోడ్డులో గల వైన్స్ షాప్ రేకుల పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. సోమవారం యాజమాని వైన్స్ ఓపెన్ చేయగా పై రేకులు పగులగొట్టి ఉండడంతో సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గోదావరిఖని క్లూస్‌టీంకు సమాచారం ఇచ్చి షాప్‌లో ఆధారాల కోసం తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దొంగతనంలో 50వేల నగదతోపాటు 50వేల మద్యం చోరికి గురైనట్లు తెలిపారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు, క్రీడాకారులు

ఉత్తమ క్రీడాకారులకు ప్రోత్సాహం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- జిల్లాకు సీఎం కప్ క్రీడాజ్యోతి

సుల్తానాబాద్, అక్టోబర్ 14 : ప్రతిభ గల క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. నవంబర్‌లో ప్రారంభం కానున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న టార్చ్‌ర్యాలీ సోమవారం సుల్తానాబాద్‌కు చేరుకుంది. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు జెండా ఊపి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడారు. ప్రతిభ చూపుతున్న క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరాలను ప్రకటిస్తూ ప్రోత్సహిస్తున్నదన్నారు. చదువులతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శాస్త్రీనగర్‌లో ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీలో డీవైఎస్‌వో సురేశ్, పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, కడారి రవీందర్, నాయకులు మినుపాల ప్రకాశ్ రావు, గాజుల రాజమల్లు, అంతటి అన్నయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాశ్ రావు, కుమార్ కిషోర్, గెల్లు మధుకర్, ప్రసాద్, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి బలవన్మరణం

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 14: ఎల్‌బీనగర్‌కు చెందిన మామిడి శ్రీనివాస్(49) రెండు నెలల నుంచి మద్యానికి బానిసయ్యాడు. కూతురు దివ్యాంగురాలు కావడంతో ప్రతి రోజు బాధపడుతుండేవాడు. ఆదివారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. తెల్లవారేసరికి ఉరేసుకున్నాడు. శ్రీనివాస్ భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ టీ శ్రీనివాస్ తెలిపారు.

కుటుంబ కలహాలతో..

విఠల్‌నగర్‌కు చెందిన తిప్పని రాజేశ్వరి (55) కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ టీ శ్రీనివాస్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రాజేశ్వరి పెద్ద కొడుకుకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. కొడుకుకోడలు మధ్య గొడవలు జరిగాయి. ఆరునెలల క్రితం కోడలు పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి కొడుకు కుమార్ ఏ పనిచేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. కోడలు ఇంటి నుంచి వెళ్లిపోవడం, కొడుకు మద్యానికి బానిసకావడంతో రాజేశ్వరి మనస్తాపానికి గురైంది. సోమవారం ఉదయం వంటగదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. చిన్న కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య

మంథని రూరల్, అక్టోబర్14: కడుపు నొప్పి భరించలేక ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న ఘటన మంథని మండలం అక్కెపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. మంథని ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. అక్కెపల్లికి చెందిన గోవిందారపు ముత్తయ్య (49) పదేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. పలు వైద్యశాలలలో చికిత్స చేయించుకున్నా కడుపు నొప్పి తగ్గలేదు. దీంతో ఇరకపోవటంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామసభల్లోనే ఇందిరమ్మ కమిటీలు వేయాలి

పాలకుర్తి, అక్టోబర్14: ప్రభుత్వం పేద , మధ్య తరగతి ప్రజలకు మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపికకు వేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముల్కలకొమురయ్య అధికారులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ఇందిరమ్మ కమిటీలో గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శితో పాటు ఇతర సభ్యుల ఎంపికను గ్రామసభలో పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రస్తుతం పంచాయతీల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు లేనందున రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా, గ్రామ సభల ద్వారా ఎన్నుకోవాలన్నారు.

ఐఎంఏ కార్యవర్గం ఎన్నిక

క్యాస శ్రీనివాస్

లక్ష్మీవాణి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 14: రామగుండం ఐఎంఏ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు క్యాస శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా డాక్టర్ లక్ష్మీవాణి, కోశాధికారిగా డాక్టర్ నాగిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రామగుండం ఐఎంఏలో సమూల మార్పు తీసుకురానున్నట్లు తెలిపారు. వైద్యులకు సంక్షేమానికి కృషి చేస్తానారు. వీరిని పలువురు అభినందించారు.

అంబేద్కర్ దమ్మ దీక్ష

కోల్‌సిటీ, అక్టోబర్ 14: సామ్రాట్ అశోక విజయ దశమి, బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ దమ్మ దీక్ష దినోత్సవం గోదావరిఖనిలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు భవన్‌లో నిర్వహించారు. వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో-కన్వీనర్ దుబాసి బొందయ్య గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు సంఘం నాయకులు కాంపెల్లి సతీష్, కొంకటి లక్ష్మణ్, కల్వల సంజీవ్, రాజేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి సస్పెన్షన్

ముత్తారం, అక్టోబర్ 14: అడవి శ్రీరాంపూర్ గ